




# కరపత్రం

SINCE 2014

శుక్రవారం ఆగస్ట్ 1 2025 సంపుటి :0 సంచిక :287 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


## తిరుమలలో రీల్స్ చేస్తే కఠిన చర్యలు

హెచ్చరించిన టిటిడి అధికారులు



2 లో

## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

ప్రభుత్వానికి నోటీసులు జారీ



2 లో

## రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా



2 లో

# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో

## పనులను తక్షణమే పునఃప్రారంభించాలి: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో పనులను తక్షణమే పునఃప్రారంభించాలని.. డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానంలో మిగిలిన పనిని పూర్తి చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నీటిపారుదలశాఖపై సంబంధిత అధికారులతో మంత్రి గురువారం సచివాలయంలో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్జీఆర్ఐ, జీఎస్ఐతో కలిసి ఎలక్ట్రోమేగ్నటిక్ సర్వేను ఉపయోగించి ఎస్ఎల్‌బీసీ పనులు చేస్తున్నట్లు చెప్పారు. కచ్చితమైన ప్రణాళిక, ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు వీలుగా లైడార్ సర్వే వేగవంతం చేయాలన్నారు. “వానాకాలం పంట కోసం జలశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక రూపొందించాలి. మొత్తం ఆయకట్టుకు నీరు అందేలా చూడాలి. ఇందుకోసం జిల్లా కలెక్టర్లు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి. నీరు లేక రైతులు ఎవరూ ఇబ్బంది పడొద్దు. శాఖ మొత్తం దూరదృష్టితో,



జలాశయాల్లోని నీటిని పూర్తిగా వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందించి, రైతులు నీటి సమస్యలు లేకుండా చూసుకోవాలి.
వర్షాకాలంలో ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి. భారీ వర్షాలకు గండ్లు పడకుండా నివారణ చర్యలు తీసుకోవాలి.
అన్ని జలాశయాల్లో పూడికతీత

## ఎర్రవల్లిలోని నివాసంలో పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం



గజ్వేల్: ఎర్రవల్లిలోని నివాసంలో పార్టీ నేతలతో భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో పాటు పలువురు నేతలు భేటీకి హాజరయ్యారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. ఈ అంశంపై నేతల మధ్య చర్చ జరిగినట్టు సమాచారం.

## సుప్రీంకోర్టు తీర్పును భారాస స్వాగతిస్తోంది: ఎమ్మెల్యే కేపీ వివేకానంద

హైదరాబాద్: పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు విషయంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్టు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కేపీ వివేకానంద చెప్పారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..



2లో

## ఐవీఎఫ్ కోసం వస్తే సరోగసీ వైపు మళ్లించారు.. 'సృష్టి' కేసు రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు



2లో

## 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి: కేటీఆర్



2లో

# పరిగిలో కాంగ్రెస్ పాదయాత్ర..

## ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ వెంట నడిచిన కాంగ్రెస్ శ్రేణులు





స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర ప్రారంభమైంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం గురువారం (జులై 31) పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. మీనాక్షి నటరాజన్ తో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. సాయంత్రం రంగారెడ్డి జిల్లా పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్రకు తరలివచ్చారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఆగస్ట్ 1 2025

# సంపాదకీయం

## కట్టని కాళేశ్వరమే బనకచర్ల

జీవధార జగడాలు జటిలమైనవి. నీటి పంపకాలలో పక్షపాతాలు ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించాయి. వేరుపడిన దశాబ్దం అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి%-%బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు (లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్) ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల ఘర్షణలు పునఃప్రారంభమయ్యే పరిస్థితిని కల్పించింది. రైతులు సమృద్ధ సాగునీటి వసతిని కోరుతున్నారు. వారి ఆరాటం రాజకీయవేత్తలకు మరొక మెగా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆరంభించేందుకు ఆలంబన అయింది. బనకచర్ల ప్రాజెక్టు ఏమిటి? అది ఆంధ్రప్రదేశ్ కాళేశ్వరం! తెలంగాణలో కట్టిన కాళేశ్వరం, ఆంధ్రలో ప్రతిపాదిత బనకచర్ల మధ్య పోలికలు కొట్టొచ్చినట్టు కనిపిస్తాయి. తొమ్మిది దశలవారీగా నీటి పంపింగ్, ఇంచుమించు 400 కిలోమీటర్ల దూరానికి బదలాయింపు, కాలువలు, సొరంగాలు, 150 టీఎంసీలకు పైగా నీటి నిల్వ చేసే భారీ జలాశయాలు. రెండిటి నిర్మాణ వ్యయ అంచనా కూడా సమస్థాయిలో ఉన్నది. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే ప్రాజెక్టులివి. భారీ ప్రాజెక్టులు, వాటిని మించిన మహా భారీ ప్రాజెక్టులు నిర్మించడమనే ప్రక్రియ అప్రతిహతంగా సాగిపోతోంది. నిర్మాణ వ్యయాలు పోటా పోటీగా పెరిగిపోతున్నాయి. ఈ పోటీ సుడిలో బనకచర్ల లాంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చిక్కుకున్నాయి. వ్యవస్థాపిత ప్రమాణాలు, ఆర్థిక తర్కాన్ని ఈ ప్రాజెక్టులు పరిగణనలోకి తీసుకోవు. పర్యావరణ వ్యవస్థల పరిరక్షణను పట్టించుకోవు. పుట్టని తరాల వారిపై పడుతున్న భారం గురించి కించిత్ ఆలోచన కూడా ఉండదు. ఈ పరిణామాలు మినహా యింపుగా కాకుండా ఒక సాధారణ ప్రమాణంగా వాటిల్లుతున్నాయి. ప్రాజెక్టు పరిమాణం ఎంత భారీగా ఉంటే అంత మంచిది, నిర్మాణ వ్యయం ఎంత అధికంగా ఉంటే అంత ప్రయోజనకరం. కాళేశ్వరం, బనకచర్ల కథ ఒకటే. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికాలో సైనిక%-% పారిశ్రామిక వర్గాల కుమ్మక్కుతో ఆయుధోత్పత్తి పరిశ్రమలు విస్తరిల్లినట్టుగా ఇప్పుడు మన దేశంలో రాజకీయ వర్గాలు%-% బిల్డర్లు, ఇంజనీరింగ్ సంస్థల కుమ్మక్కుతో మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్టుల నిర్మాణం పెచ్చరిల్లిపోతోంది. సమస్త వ్యవస్థాపిత ప్రమాణాలు, నియమ నిబంధనలు, నదీ జల పంపకాల ఒప్పందాలు, వ్యయ ప్రయోజన తర్కాన్ని భూస్థాపితం చేసేందుకు ఆంధ్ర, తెలంగాణ, గోదావరి ఎగువ రాష్ట్రాలు, భారత ప్రభుత్వం, కేంద్ర జల సంఘం ఏకీభవిస్తేనే బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం సుసాధ్యమవుతుంది.

ఈ ప్రాజెక్టు ఎప్పటికైనా ఒక రూపు తీసుకుంటే, అంతర్ రాష్ట్ర ఒప్పందాలను లక్ష్య పెట్టకుండా తమకు తోచిన రీతిలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టేందుకు అన్ని రాష్ట్రాలనూ పురిగొల్పుతుంది. రాయలసీమ రైతుల ఆదాయాన్ని పెంపొందించేందుకు బనకచర్ల నిర్మించాల్సిన అవసరం లేదు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యి, నీటి సరఫరా మొదలైనా నిర్వహణ వ్యయం పంట దిగుబడుల విలువ కంటే అధికంగా ఉంటుందని చెప్పేందుకు పెద్ద తెలివితేటలు అవసరం లేదు. నీటి సరఫరా వ్యయం ఎకరానికి రూ.50వేలకు మించి ఉంటుందని ఇప్పటికే కొంతమంది లెక్క కట్టారు. బనకచర్ల నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించినా అది ఆంధ్రా ప్రజలకు పెద్ద భారమవుతుంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 200 టీఎంసీల నీరు అందుబాటులో లేదుబీ సముద్రానికి తరలిపోయే నీరు ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాతిపదిక కాదుబీ సీడబ్ల్యూసీ ఈ ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితులలోను అనుమతినివ్వబోదుబీ సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టలేదుబీ అనుమతి లేకుండానే నిర్మాణాన్ని ఆరంభించిన పక్షంలో ఎగువ రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది. సముద్రం లోకి వృథాగా పోతున్నాయని చెబుతున్న 3000 టీఎంసీల నీటిలో ఎగువ రాష్ట్రాలు వివిధ కారణాల వల్ల ఉపయోగించుకోని జలాలు కూడా ఉన్నాయనేది విస్మరించకూడదు. వరద జలాలు అన్న భావనే లేదు. నదుల్లో ప్రవహించే నీటిని అడ్డుకోవడం, ఉపయోగించుకోవడం కుదరదు. ఈ కారణంగానే సీడబ్ల్యూసీ ఆయా నదుల్లో లభ్యమయ్యే నీటికి సంబంధించి అంచనాలు వేసి, పరీవాహక ప్రాంత రాష్ట్రాలకు కేటాయింపులు జరుపుతోంది. బనకచర్ల ప్రస్తుత అంచనా వ్యయం రూ.80,000 కోట్లు. అంతిమంగా ఇది రూ.1,50,000 కోట్లకు పెరగవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ మొత్తాన్ని మరింత అర్థవంతంగా, మరింత ప్రయోజనకరమైన ప్రాజెక్టులకు వినియోగించాలి. తెలంగాణ రాష్ట్రం తప్పకుండా బనకచర్లను వ్యతిరేకిస్తుంది. అయితే అది తమ న్యాయబద్ధమైన వ్యతిరేకతలను సీడబ్ల్యూసీ అధికార పరిధిలో వ్యక్తం చేయాలి. ప్రజల వద్దకు ఈ సమస్యను తీసుకుపోయి భావావేశాలను రెచ్చగొట్టడం మంచిది కాదు. బనకచర్లపై వ్యతిరేకత వ్యక్తం చేసేందుకు వ్యవస్థాపిత ప్రమాణాలు, వేదికలు ఉన్నాయి.

ఈ సమస్య తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య కాదు. తెలంగాణ రాష్ట్రం గోదావరి నదీజలాల ట్రిబ్యునల్ తమకు కేటాయించిన నీటిలో సగభాగాన్ని కూడా ఉపయోగించుకోవడం లేదు. ఆంధ్రప్రదేశ్ తన వాటాను ఇప్పటికే పూర్తిగా వినియోగించుకుంటోంది. బనకచర్లపై ముందస్తు సాధ్యాసాధ్యాల నివేదికకు సంబంధించి సీడబ్ల్యూసీ తెలంగాణ ప్రభుత్వానికి రాసిన లేఖలో సూచించిన విధంగా ఆంధ్రకు అదనపు జలాలు సమకూరుస్తామని తెలంగాణ ప్రభుత్వం లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడమనేది జరగని విషయం. తనకు కేటాయించిన నీటి వాటా, భావి ప్రాజెక్టులపై తన హక్కును వదులుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అంగీకరిస్తే తప్ప, దాని నుంచి ఆంధ్రప్రదేశ్ 200 టీఎంసీల నీటిని వాడుకునేందుకు తమకు అభ్యంతరం లేదనే లిఖితపూర్వక హామీ పొందడమనేది జరగదు. సీడబ్ల్యూసీ బాధ్యతలు, అధికారాలు రాజ్యాంగ నిర్దేశితమైనవి. తమకు కేటాయించిన నదీజలాల ఆధారంగా కాకుండా ఇతరత్రా నిర్మించేందుకు తలపెట్టిన కొత్త ప్రాజెక్టులకు అనుమతిని నిర్ద్వంద్వంగా నిరాకరించేందుకు సీడబ్ల్యూసీకి అధికారమున్నది. నీటి కేటాయింపులు పొంది, ప్రస్తుతం ఆ జలాలను ఉపయోగించుకోలేకపోతున్న రాష్ట్రాల భావి ప్రయోజనాలను పరిరక్షించే బాధ్యత కూడా సీడబ్ల్యూసీపై ఉన్నది. ఎగువ రాష్ట్రాలు ఏవైనా తమ వాటా నీటిని ఉపయోగించుకోలేకపోతే దిగువ రాష్ట్రాలు వాటిని ఉపయోగించుకునేందుకు వీలులేదు. ఉమ్మడి పరీవాహక ప్రాంతంలోని ఇతర రాష్ట్రాల అవసరాలు, ఆకాంక్షలను తప్పక గుర్తించి, గౌరవించాలి. ఈ దృష్ట్యా వరద జలాలు, సముద్రానికి వృథాగా వెళుతున్న నీరు అనే భావనలు బనకచర్ల తరహా అదనపు ప్రాజెక్టుల నిర్మాణానికి ఆలంబన కాబోవు. సముద్రంలోకి ప్రవహిస్తున్న నీరు వృథా అయిపోతుందనేది పూర్తిగా కాలం చెల్లిన భావన. నదీ ప్రవాహాలను అడ్డుకుంటే పర్యావరణ విపత్తులు సంభవిస్తాయి. నదులు స్వేచ్ఛగా సముద్రానికి ప్రవహించాలి.. ఇది పర్యావరణ అవసరం.

కోస్తా ప్రాంతాలు ఈ నీటిపైనే ఆధారపడి ఉన్నాయి. ఈ కారణంగానే వరద జలాల భావన అనేదే లేదని సీడబ్ల్యూసీ స్పష్టం చేసింది. ఏ ప్రాజెక్టుకూ వరద జలాల కేటాయింపు లేదని ఖండితంగా పేర్కొంది. బనకచర్ల ముందస్తు సాధ్యాసాధ్యాల నివేదికపై సీడబ్ల్యూసీ తీసుకున్న విధానపరమైన వైఖరి అది. గోదావరీ తీరస్థ రాష్ట్రాలకు 18 ఫిబ్రవరి 2022న రాసిన లేఖలో ఇచ్ఛంపల్లి వద్ద 75 శాతం మిగులు జలాల లభ్యత (ఏదైనా ప్రాజెక్టు తలపెట్టినప్పుడు ఆ ప్రాజెక్టు కింద ఏర్పాటయ్యే ఆయకట్టుకు నాలుగేళ్లలో కనీసం మూడేళ్లపాటైనా నిర్దేశిత సాగునీరు అందుబాటులో ఉండే విధానాన్ని 75 శాతం లభ్యత అంటారు) లేదని కేంద్ర జలసంఘం స్పష్టం చేసింది.

## ఐవీఎఫ్ కోసం వస్తే సరోగసీ వైపు మళ్లించారు.. ‘సృష్టి’ కేసు రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రతను 5 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. సరోగసీ చేయకపోయినా చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని.. ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు.

“రాజస్థాన్ దంపతులనూ సరోగసీ విషయంలోనూ నమ్రత మోసం చేశారు. వాళ్లు డీఎన్‌ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో.. విషయం బయటపడుతుందని తప్పించుకున్నారు. కొన్ని రోజుల సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని వారికి చెప్పారు. వినకపోవడంతో తన కుమారుడితో రాజస్థాన్ దంపతుల్ని బెదిరించారు. సరోగసీ పేరుతో ‘సృష్టి’సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసీ వైపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు. ఏపీలో కొంతమంది ఏఎన్‌ఎంల సహాయం కూడా తీసుకున్నారు. గాంధీ ఆస్పత్రి అనస్థీషియన్ డాక్టర్ సదానందం వీరికి పూర్తిస్థాయిలో సహకరించారు” అని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

## 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ‘సత్యమేవ జయతే’ అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన ఈమేరకు స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి దన్యవాదాలు తెలిపారు.

“రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన భారత రాష్ట్ర సమితి లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి” అని కేటీఆర్ పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును భారాస స్వాగతిస్తోంది: ఎమ్మెల్యే కేపీ వివేకానంద

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు విషయంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్టు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కేపీ వివేకానంద చెప్పారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంపై ముఖ్యమంత్రికి గౌరవం ఉంటే వెంటనే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి.. ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. గతంలో న్యాయవ్యవస్థను శాసించే విధంగా సీఎం వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో

### పనులను తక్షణమే పునఃప్రారంభించాలి: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

జవాబుదారీతనంతో పనిచేయాలి. వర్షాకాలం నేపథ్యంలో యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలి. ఎక్కడా ఎలాంటి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. వర్షాకాలంలో సంభవించే అతి భారీ వర్షాలకు గండ్లు పడకుండా చర్యలు తీసుకోవాలి. అన్ని జలాశయాల్లో పూడికతీత పనులు చేపట్టాలి.

నీటిపారుదలశాఖకు చెందిన భూములు, ఇతర ఆస్తుల్లో ఆక్రమణలు గుర్తించి తొలగించాలి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి. స్థానిక మున్సిపల్, పోలీసు శాఖలను సంప్రదించి ఆక్రమణలు తొలగించాలి. డిప్యూటీ ఇంజినీర్లు మొదలు ఇంజినీర్ ఇన్ చీఫ్ స్థాయి వరకు అన్ని స్థాయిల్లో పదోన్నతుల ప్రక్రియ రెండు నెలల్లో పూర్తి చేయాలి”అని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

### విభజన చట్టం ప్రకారం కాజీపేట రైల్వే కోచ్ ఎపికి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్ధకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు- చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు- బదులిచ్చింది. దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు- ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు- రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు.

షెడ్యూల్ లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు. భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్ లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగల సామర్థ్యం గల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ఎ÷-లాన్ చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మంజూరై రైల్ వికాస్ నిగమన్ లిమి-టె-డ్ కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ-ని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు వయా అమరావతి అనే 56.53 కిలోమీటర్ల కొత్త లైన్ మంజూరు చేయబడింది.

## తిరుమలలో రీల్స్ చేస్తే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

రీల్స్ పిచ్చిలో కొందరు తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్నారు. అలాగే స్వామికి అపచారం చేస్తున్నారు. దీనిపై టిటిడి తీవ్రంగా స్పందించింది. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తిరుమల శ్రీవారి ఆలయం ముందు, మాడ వీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు, డ్యాన్స్‌లతో సోషల్ మీడియా రీల్స్ చేస్తుండటంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని తితిదే విజిలెన్స్ సిబ్బంది గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని తితిదే పేర్కొంది. పవిత్రమైన క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర, అసభ్యకర చర్యలు అనుచితమని.. ఇక్కడ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కావాలని సూచించింది. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొంది. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తితిదే తెలిపింది.

## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

మొదటి పేజీ తరువాయి

సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు.ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

## పరిగిలో కాంగ్రెస్ పాదయాత్ర..

మొదటి పేజీ తరువాయి

శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్ ముందుకు సాగారు. పాదయాత్ర పూర్తైన తర్వాత రాత్రి పల్లె నిద్ర చేయనున్నారు. శుక్రవారం (ఆగస్టు 01) ఉదయం శ్రమదానం చేసిన అనంతరం మధ్యాహ్నం పార్టీ నేతలతో భేటీ అవుతారు. అదేరోజు మెదక్ జిల్లా అందోల్ లో సాయంత్రం పాదయాత్ర కొనసాగుతుంది. ఉదయం అక్కడే శ్రమదానం చేసిన తర్వాత.. ఆగస్టు 2న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో, 3న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్?లో, 4న కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పాదయాత్ర చేపట్టనున్నారు.

జులై 31 గురువారం నుంచి ఆగస్టు 4 వరకు మొదటి విడత జనహిత పాదయాత్ర ఉంటుంది. ఆగస్టు 4న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌లో సమావేశం ఉంటుంది. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో కార్యక్రమాలు ముగిశాక రెండో విడతగా పాదయాత్ర, శ్రమదానాలు ఆగస్టు 8 నుంచి యథావిధిగా కొనసాగుతాయని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు.

## ఐఐటీ ఖరగ్‌పుర్.. ఆత్మహత్యల నివారణకు ‘చిన్న ఫ్యాన్లు’!




విద్యార్థుల వరుస ఆత్మహత్యలతో పశ్చిమ బెంగాల్‌లోని ఐఐటీ ఖరగ్‌పుర్ వార్తల్లో నిలుస్తోంది. “ అసలు ఐఐటీ ఖరగ్‌పుర్‌లో ఏం జరుగుతోంది? విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు” అని సుప్రీం కోర్టు సైతం ఇటీవల ప్రశ్నించింది. క్యాంపస్‌లో ఈ విషాదాలను నివారించేందుకు ఇప్పటికే ఆయా చర్యలు తీసుకున్న విద్యాసంస్థ.. తాజాగా మరో ప్రతిపాదనను పరిశీలిస్తోంది. ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడేందుకు వీల్లేకుండా.. హాస్టల్ గదుల్లో పెద్ద సీలింగ్ ఫ్యాన్ల స్థానంలో చిన్నపాటి ఫ్యాన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.“క్యాంపస్‌లోని విద్యార్థులతో ఇప్పటికే నిత్యం సంప్రదింపుల్లో ఉంటున్నాం. ప్రతి నెలా వారి తల్లిదండ్రులతో మాట్లాడుతున్నాం. స్టూడెంట్స్‌కు మానసిక స్థైర్యం అందించేందుకు మహిళా సిబ్బందితో ‘క్యాంపస్ మదర్స్’ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. సైకియాట్రిస్టును అందుబాటులో ఉంచడం వంటి చర్యలు తీసుకుంటున్నాం. వీటికి తోడుగా సీలింగ్ ఫ్యాన్ల పరిమాణాన్ని తగ్గించడం వంటి మార్గాలను అన్వేషిస్తున్నాం. చిన్న ఫ్యాన్ల ఏర్పాటు మానసిక సమస్యలకు పరిష్కారం కానప్పటికీ.. అప్పటికప్పుడు తీసుకునే తీవ్ర నిర్ణయాలను కట్టడి చేసేందుకు దోహదపడుతుందని భావిస్తున్నాం. ఐఐటీ కాన్పుర్‌లో దాదాపు 16 వేలమంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడి 21 హాస్టళ్లలోని ఫ్యాన్లను దశలవారీగా మార్చాలని భావిస్తున్నాం” అని ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ సుమన్ చక్రవర్తి ఓ వార్తాసంస్థకు తెలిపారు.

ఐఐటీ ఖరగ్‌పుర్‌లో ఈ ఏడాది నలుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నెల 18న ఓ మెకానికల్ ఇంజినీరింగ్ స్టూడెంట్ ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులను తెలుసుకునేందుకు విద్యాసంస్థ 10 మంది సభ్యులతో నిజనిర్ధరణ కమిటీ ఏర్పాటు చేసింది. మరోవైపు.. ఐఐటీ ఖరగ్‌పుర్‌తోపాటు నొయిడాలోని శారదా విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆత్మహత్యల అంశాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు ఇటీవల పలు ప్రశ్నలను లేవనెత్తింది. “అసలు ఐఐటీ ఖరగ్‌పుర్‌లో ఏం జరుగుతోంది? విద్యార్థులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీని గురించి ఏమైనా ఆలోచించారా? వీటిని నివారించేందుకు తీసుకున్న చర్యలేమిటి?” అని ప్రశ్నించింది.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నోట్ బుక్కుల పంపిణీ.

**కరపత్రం ప్రతినిధి వేములవాడ జూలై 31**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ 55వ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధు మహేష్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, పాఠశాల సిబ్బంది మరియు ట్రస్టు సభ్యుల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ఫార్మెటివ్ అసైన్ మెంట్ బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించడం జరిగిందని ట్రస్టు సభ్యులు తెలియజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్కులు అందించడం సంతోషంగాఉందని, అంతేకాకుండా మై



వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతోమంది పేదలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, ఇంకా మరెన్నో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి




ఆదర్శంగా ఉండాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్ ప్రభుత్వ ఉన్నత పస్తశాల ప్రధానోపాధ్యా యులు రాజారత్నం, పీ.ఈ.టి. ఎం.ఏ. అబ్దుల్ ఉల్ హక్ ఖాన్ ఎం.ఆర్.సి. నగేష్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతు సంఘం ఇల్లంతకుంట మండల కమిటీ ఎన్నిక.

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట జులై 31**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. మాట్లాడుతూ, ఇల్లందకుంట మండలంలోని వివిధ గ్రామాల రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కార దిశగా నిరంతరం పోరాటం చేసే విధంగా నూతన



మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అని అన్నారు. మండల అధ్యక్షులుగా జవాజి అనిల్, ప్రధాన కార్యదర్శిగా తిప్పరపోయిన శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా చింతల కౌశిక్, ఉపాధ్యక్షులుగా ఉజ్జోతుల రవి, కుమార్, రమేష్, కమిటీ సభ్యులుగా వెంకటేశ్వర్లు, తిరుపతి, ప్రశాంత్, సురేష్, రాజు, ఓదెలు, వీరిని ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగినది. ఒక ప్రకటనలో తెలిపారు.

# హౌసింగ్ బోర్డ్ వరద కాలువ సమస్య పరిష్కరించాలని ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మాజీ వార్డు సభ్యులు తుడి రవిచంద్రారెడ్డి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూలై 31**
జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద ముంపుకు గురి కాకుండా నిర్మాణ పనులను చేపట్టాలని వార్డు మాజీ కౌన్సిలర్ తుడి రవిచందర్ రెడ్డి గురువారం సాయిబాబా ఆలయం ఎదురుగా ఆమరణ నిరాహారదీక్ష కూర్చున్నారు ఈ సందర్భంగా కాలనీవాసులు మద్దతు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులు వరద కాలువను అనేకవంకలు తిప్పుతూ ఇష్ట రీతిన నిర్మించారని ఎలాంటి ప్లానింగ్ లేకుండా చేయడం వల్ల ఇప్పటికే హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ముంపునకు గురై ఆస్తి నష్టం తో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉప ఎన్నికల సమయంలో మంత్రులు ఎమ్మెల్యేలు వచ్చి పరిష్కరిస్తామని చెప్పిన హామీ హామీగానే మిగిలిందని ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 1000 కోట్ల నిధులతో జమ్మికుంట పట్టణ అభివృద్ధి తో పాటు ముఖ్యంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద ముంపు



కాకుండా చూస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి పనులు పురోగతి లేదన్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు వరద కాలువ సమస్య పరిష్కరించాలని చేస్తున్న ఆమరణ దీక్షకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్ మద్దతు తెలిపి సమస్య పరిష్కారం కాకపోతే బిజెపి ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ హామీ దీక్ష విరమణ హౌసింగ్ బోర్డు వరద కాలువ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే కోటి పైచిలుకు నిధుల కోసం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందని అవి రాగానే పనులు ప్రారంభిస్తామని అలాగే అక్రమ కట్టడాలను గుర్తించి 15 రోజుల్లో నోటీసులు అందజేస్తామని హామీ ఇవ్వగా కాలనీవాసులు రవిచంద్ర రెడ్డి దీక్షను విరమించేందుకు అంగీకరించారు మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరంపజేశారుఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకట్ రెడ్డి నసీరుద్దీన్ మల్లారెడ్డి సారంగపాణి కొమరారెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాం ఉపాధ్యక్షునిగా ఎన్నికైన పొనగంటి మల్లయ్యకు ఆత్మీయుల సన్మానం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జులై 31**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా నేడు పట్టణంలోని అంబెడ్కర్ కాలనీ యూవత ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో లో జమ్మికుంట పట్టణంలోని యూవత గుల్లి ప్రతాప్, వడ్లూరి భాస్కర్, వడ్లకొండ రమేష్, గుల్లి రమేష్, వడ్లూరి సంపత్, గూట్ల అఖిల్, ఎండీ షఫీ, వడ్లూరి సిద్దు, బిట్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు గ్లాసుల పంపిణీ

**కరపత్రం ప్రతినిధి వేములవాడ జులై 31**
బొల్లారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయురాలు మమత మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందించడం సంతోషంగా ఉందని ట్రస్టు ద్వారా దాతల సహకారంతో చేస్తున్న అన్నదాన సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్. బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, మధు కవిత, మధు ప్రత్యుష, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎండి. గౌసియా ఉపాధ్యాయురాలు బి. మమత, మాజీ సర్పంచ్ మల్లేశం, తడిగొప్పుల గోవర్ధన్, బుర్ర పర్షరాం, లక్కే మల్లయ్య,ఈసంపెల్లి రాములు,తదితరులు పాల్గొన్నారు.





# ట్రాఫిక్ పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 31:**
ట్రాఫిక్ పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూలై 30న గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తుండగా విధుల్లో భాగంగా హెల్మెట్ లేని ద్విచక్ర వాహనాలకు కెమెరాతో ఫోటోలు తీస్తున్నాడు. అదే సమయంలో నడుచుకుంటూ వెళ్తున్న గోదావరిఖని పవర్ హౌస్ కాలనీకి చెందిన అనుమాల మనోజ్ కుమార్ అనవసరంగా ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగిస్తూ దురుసుగా ప్రవర్తిస్తూ ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ బెదిరించాడు. విషయాన్ని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కి తెలియపరచగా ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ ను వెంటనే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయమని చెప్పాడు. కానిస్టేబుల్ ఫిర్యాదు చేయగా వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆదేశానుసారం వన్ టౌన్ ఎస్ఐ భూమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాడు. ఎవరైనా ట్రాఫిక్ పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 31:**
రామగుండం కార్పొరేషన్ 40వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండారి సంతోష్ అకాల మరణం చెందారు. వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు హరీష్ రెడ్డి సంతోష్ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. గతంలో చెప్పినట్టుగా వారి పిల్లల చదువు కొరకు ఈ సంవత్సరానికి కాను రూ.50 వేల చెక్ ను బండారి సంతోష్ ఇంటికి వెళ్ళి 40 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యుల సమక్షంలో సంతోష్ భార్యకి అందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము, 40వ డివిజన్ విహెచ్ఆర్ ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి తిరుపతితో పాటు బిఆర్ఎస్ పార్టీ 40వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు చల్లా విజయలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొలుగురి శ్యాంసుందర్, కొండా సురేష్ వద్దిరాల రమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆయిల్ల నాగరాజు, యూత్ అధ్యక్షులు కొత్తూరి భానుచందర్, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎండి రహీం, సోషల్ మీడియా ఇంచార్జ్ మచ్చ మధుకర్ తోపాటు వీహెచ్ఆర్ ఫౌండేషన్ నాయకులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



# రవిచందర్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష విరమింప చేసిన మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూలై 31**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో హౌసింగ్ బోర్డ్ వరద కాలువ సమస్య పరిష్కరించాలని మాజీ వార్డు సభ్యులు తుడి రవిచంద్రారెడ్డి



అమరణ నిరాహార దీక్ష చేపట్టారు హౌసింగ్ కాలనీ సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ హామీ దీక్ష విరమణ హౌసింగ్ బోర్డు వరద కాలువ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే కోటి పైచిలుకు నిధుల కోసం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందని అవి రాగానే పనులు ప్రారంభిస్తామని అలాగే అక్రమ కట్టడాలను గుర్తించి 15 రోజుల్లో నోటీసులు అందజేస్తామని హామీ ఇవ్వగా కాలనీవాసులు రవిచంద్ర రెడ్డి దీక్షను విరమించేందుకు అంగీకరించారు మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరంపజేశారుఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకట్ రెడ్డి.నసీరుద్దీన్ మల్లారెడ్డి సారంగపాణి కొమరారెడ్డి ఉప్పుల సాంబశివారెడ్డి . దిండిగాల మల్లయ్య . కొమురయ్య. కుమారస్వామి రమణయ్య తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు

# ధర్మస్థలి మిస్టరీ మరణాలపై దర్యాప్తు

**కరపత్రం ప్రతినిధి బెంగళూరు,జూలై31**
కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం 'ధర్మస్థల' లో అనుమానస్పద మరణాల మిస్టరీపై విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలో కొన్ని శవాలను పూడ్చి పెట్టానని ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు చూపించిన ప్రదేశాల్లో తవ్వకాలు చేపట్టింది. ఇందులో ఓ చోట గురువారం కొన్ని అవశేషాలను గుర్తించారు. ఇప్పటివరకు ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడం గమనార్హం. పారిశుద్ధ్య కార్మికుడి ఫిర్యాదు నేపథ్యంలో ఈ అనుమానాస్పద మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గత సోమవారం నుంచి సిట్ అధికారులు.. అతడిని వెంట తీసుకెళ్లి దర్యాప్తు చేపట్టారు. నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి పరిశోధన ప్రారంభించారు. మృత దేహాలను పూడ్చిపెట్టినట్లుగా మొత్తం 13 చోట్లను అతడు గుర్తించగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఆరో ప్రాంతంలో మానవ అవశేషాలు బయటపడ్డాయి. వాటిని ఫోరెన్సిక్ బృందం సేకరించి ల్యాబ్‌కు పంపించింది. ల్యాబ్‌లో పరీక్షించిన తర్వాతే వాటి గురించి వివరాలు తెలుస్తాయని సిట్ అధికారులు చెబుతున్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం.లో ఇటీవల మిస్టరీ మరణాలపై దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేశాడు. 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు- అనుమానాలున్నట్లు- పేర్కొనడం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. 2014 డిసెంబరులో తమ కుటుంబంలోని ఒక యువతిని కొందరు లైంగికంగా వేధిస్తుండడంతో తాము అజ్ఞాతం

# పేద విద్యార్థిని చదువు కోసం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**కరపత్రం ప్రతినిధి కోణారావుపేట జులై 31**
కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు - రమ దంపతుల కుమార్తె దక్షిత మధ్యప్రదేశ్ లోని కత్నిలో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. 7వ తరగతి కోసం 2 లక్షల 50 వేలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబం అని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షిత చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల చెక్కును సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఛాంబర్ లో విద్యార్థిని తండ్రి నాగరాజు కు అందజేశారు. ఉన్నత చదువులు చదివేందుకు దక్షిత కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు దక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



కరపత్రం
తెలుగు దిన పత్రిక


# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- జిల్లా పౌర సంబంధాల అధికారి, పి.రాజేంద్రప్రసాద్
- ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కరపత్రం ప్రతినిధి న్యూస్ ఆగస్టు 1**






మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమిరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ, సన్న బియ్యం,రేషన్ కార్డుల, పంపిణీ, ఇందిరా జల గిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు, వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు, జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారథులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు, ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,ఐలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, దప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కి యాది, కందుకూరి అనిల్, పరమేష్, పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి

- రైల్వే నుండి స్ట్రక్చరల్ డిజైన్, డ్రాయింగ్స్ మార్చి పూర్తి కాకపోవడానికి నిర్లక్ష్యానికి భాద్యులు మీరు కాదా
- పనులు ఆలస్యం అవుతున్నాయని బిజెపి రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుంది
- బిఆర్ఎస్ నాయకుడు బిజెపి ముసుగు వేసుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు
- మొన్న మార్చి వరకు స్ట్రక్చరల్ డిజైన్ మరియు డ్రాయింగ్స్ పూర్తి కాలేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తెరవెనుక నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండు
- మీడియాతో మాట్లాడిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





**కరీంనగర్ కరపత్రం ప్రతినిధి న్యూస్):**
తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి రైల్వే నుండి స్ట్రక్చరల్ డిజైన్ మరియు డ్రాయింగ్స్ ను పూర్తి చేయకుండా అలసత్వం ప్రదర్శించి భూసేకరణ కాకపోవడం వల్ల పనులు జరుగలేదని రాష్ట్ర ప్రభుత్వం పై నెట్టేయాలని చూస్తున్న బిజెపి నిజ స్వరూపం ప్రజలకు తెలుపడానికే పనులు పరిశీలించి వాస్తవాలు మీడియా ద్వారా తెలియజేస్తున్నానని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.2025 మార్చి 27 వ తారీఖు రోజు డ్రాయింగ్స్ ఫైనల్ అయ్యాయని ఆర్ అండ్ బి అధికారులు మెయిన్ పియర్స్ వదిలి పెట్టి మిగతా పియర్స్ పనులు పూర్తి చేసి డ్రాయింగ్స్ కోసం వేచి చూడాల్సి వచ్చిందని గత అయిదు సంవత్సరాలు ఎంపిగా ఇప్పుడు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ఉన్న బండి సంజయ్ కుమార్ డ్రాయింగ్స్ విషయంలో జాప్యం చేశారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. విషయాన్ని కప్పి పుచ్చడం కోసం భూసేకరణ జరగక పోవడం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం పై నెట్టే ప్రయత్నాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నరేందర్ రెడ్డి అన్నారు.బిజెపి నాయకుల డైవర్షన్ పాలిటిక్స్ పైనే నిమగ్నమై ఉన్నారని డివిజన్ల డిలిమిటేషన్ విషయంలో ఎంఐఎం కు అనుకూలంగా చేశామని,బిసి లకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ముస్లింలకు కేవలం 1.8 శాతం వస్తే పది శాతం వస్తుందని మూడు సంవత్సరాలుగా కనీసం డ్రాయింగ్స్ పూర్తి చేయలేక పనులు ఆలస్యమైతే దాన్ని రాష్ట్ర ప్రభుత్వం పై నెట్టేయాలని చూడడం ఇవన్నీ కూడా బిజెపి డైవర్షన్ పాలిటిక్స్ అని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బిజెపి నాయకులు చిత్తశుద్ధితో పనులు పూర్తి చేయడంలో సహకరించాలని కోరారు.

# గంగాధరలో చెట్ల తీర్థాల సందడి-కబడ్డీ,కోకో ఆడిన మహిళలు

**కరపత్రం ప్రతినిధి ఆగస్టు1 కరీంనగర్ జిల్లా గంగాధర**
కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రం లో చెట్ల తీర్థాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. పల్లె వాతావరణంలో మహిళలు జాతరలా మారిన ఈ వేడుకల్లో ఆడపడుచులు వానరాగాల మాదిరిగా కట్టుబొట్టులతో సందడి చేశారు. పల్లె నడిబొడ్డు నడుమ చెట్టు నీడలో జరిగిన చెట్ల తీర్థాలకు చిరత వారి కుటుంబం, జారతి వారి కుటుంబంతో పాటు గ్రామంలోని మహిళలు ఒక్కటై పాల్గొన్నారు. మహిళల కోలాటాలు, జానపద పాటలు, ఊరంతా మిక్కిలి చేసిన అనుబంధాల వన్నెలు %-%పండుగ కంటే పెద్దగా ఆనందాన్ని నింపాయి. మహిళలు కబడ్డీ-కొకొ ఆడి అన్ని రంగాల్లో మహిళలు ప్రతిభ కనబరుస్తారు అని చాటి చెప్పారు, చెట్టు కింద


కబడ్డీ ఆట ఆడుతున్న మహిళలు


ఒకే చోట కూర్చుని కలిసి విందు భోజనం చేస్తున్న కుటుంబాలు


ఖోఖో ఆట ఆడుతున్న మహిళలు

విందు భోజనం అన్నపూర్ణ దేవిలా తయారై వడ్డించిన వంటలు %-% ఉప్పు కారాలు కంటే గుండెను తాకే మమకారమే ఎక్కువగా కనిపించింది.ఇది ఒక వేడుక కాదు పల్లె బంధాల ప్రదర్శన! చిన్న పిల్లల గోలలు, తాతల నవ్వులు, ఇంటికో పిండి పదార్థం, అంతటా ఓ ఉత్సాహం! ఇలాంటి సందర్భాలు ఇప్పటికీ పల్లెలో మనిషి మనిషిగా ఉన్నాడని చెబుతున్నాయి. ఇది ఒక వేడుక కాదు పల్లె బంధాల ప్రదర్శన! ఇలాంటి సందర్భాలు ఇప్పటికీ పల్లెలో మనిషి మనిషిగా ఉన్నాడని చెబుతున్నాయి. ఈ తరం వారికి %-% ఇలా కలిసి పండగలు జరుపుకోవడం అరుదైన సందర్భమే. “చెట్ల తీర్థం” అనే ఆచారం గడ్డ మీద మనుషుల బంధాలను పెనవేసి ఉంచే ఉత్సవంగా మారిన దానికి గంగాధర గ్రామం ఒక ఉదాహరణగా నిలిచింది.

# పేదల ఇళ్లపై దాడి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆనవాయితిగా మారింది

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.01) కరపత్రం ప్రతినిధి న్యూస్**

జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని సంతోష్ నగర్ కాలనికి సంబంధించిన గిరిజన కుటుంబానికి చెందిన మహిళా తన పాత ఇంటిని కూల్చి అదే 40 గజలలో కొత్త ఇంటిని కట్టుకుంటుండగా ప్రభుత్వ అధికారులంటు కోంత మంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి,నిర్మాణాన్ని ఆపాలని లేదా డబ్బులు ఇవ్వమని బెదిరించారని,స్థానిక బిజెపి నాయకులకు తెలియాడంతో సమాచారం తెలుసుకున్న





మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించి బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.సంబంధిత అధికారులతో మాట్లాడి పేదవాళ్ళు కట్టుకునే ఇళ్ళ జోలికి రావద్దని, బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ బిజెపి అధ్యక్షులు కమల్,కార్యదర్శి మరియు మాజీ యువమోర్చ అధ్యక్షులు రాము నాయక్,జిల్లా ఎస్సి మోర్చ నాయకులు బాబు,రాష్ట్ర యువమోర్చ నాయకులు సంతోష్ గుప్తా,ప్రధాన కార్యదర్శి ముచ్చెర్ల యాదగిరి యాదవ్,కార్పొరేషన్ నాయకులు శ్రావణ్, మరియు స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు కాలని వాసులు పాల్గొన్నారు.

# యాదాద్రి రుచులు హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.01) కరపత్రం ప్రతినిధి న్యూస్ బీబీనగర్:-**




ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ హైవే పక్కన నెమరగోముల మాజీ సర్పంచ్,పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు నూతనంగా ఏర్పాటు చేసిన యాదాద్రి రుచులు హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్,మాజీ సర్పంచ్ తంతరపల్లి అంజయ్య గౌడ్,నాయకులు పిట్టల అశోక్, పంజాల సతీష్ గౌడ్,యర్కల రాజు గౌడ్,బాలరాజు గౌడ్,దేవరకొండ శ్రీనివాస్,యర్కల కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కరపత్రం ప్రతినిధి న్యూస్ ఆగస్టు 1నల్గొండ జిల్లా.గుడిపల్లి**



గుడిపల్లి మండలంలోని కేశంనేనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ.ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలైన లబ్ధిదారులందరికీ ఇళ్లు ఇస్తుందని,వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టి ఇళ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యుఐ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా

**కోరుట్ల నియోజకవర్గం: ప్రతినిధి (ఆగస్టు.01) కరపత్రం ప్రతినిధి న్యూస్**



మెట్ పల్లి మాజీ జెడ్ పి టి సి ఆకుల లింగారెడ్డి కూతురి వివాహానికి మేట్ పల్లి పట్టణంలోని వి ఆర్ ఎం గార్డెన్స్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా తదితరులు పాల్గొన్నారు

# నూతన యాదాద్రి రుచులు హోటల్ ప్రారంభోత్సవం

- పాల్గొన్న మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.01) కరపత్రం ప్రతినిధి న్యూస్**



ఘట్కేసర్ మున్సిపాలిటీలో విలీనం అయిన అవుశాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యాదాద్రి రుచులు హోటల్ ప్రారంభంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా హోటల్ యాజమాన్యం సంకూరి నాగరాజుకి శుభాకాంక్షలు తెలుపుతూ,వినియోగదారులకు మంచి ఆహారం అందిస్తూ,ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు.అనంతరం హోటల్ లో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,సీనియర్ నాయకులు కావడి మాధవ రెడ్డి,బీబీనగర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ వాకిటి సంజీవ రెడ్డి,మాజీ సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్,పాత్రికేయ మిత్రులు రావుల నవీన్,వెంకటేష్,నాయకులు సందీప్ రెడ్డి,సోమారం శంకర్,యర్కల రాజు గౌడ్,రాము,వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.01) కరపత్రం ప్రతినిధి**



బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు మంగ బలమని - శ్రీశైలం దంపతుల కుమార్తె భార్గవి - సాయికుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మాజీ ఎంపీపీ,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ వేడుకలో మంగ గండయ్య,బీబీనగర్ నగర్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మంగ అశోక్,లోకదాసు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ నూతన సీఐ కి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.01)కరపత్రం ప్రతినిధి**



ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బాలస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,కీసర గుట్ట దేవాలయ డైరెక్టర్ సగ్గు అనిత,మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్,సీనియర్ నాయకులు కే.నర్సింగ్ రావు,ఈడబ్ల్యూఎస్ కాలని అధ్యక్షులు కేశవ పట్నం ఆంజనేయులు,సెక్రటరీ పి.శశిదరన్,జె.నాగభూషణం చారి,కే.సత్య నారాయణ,గోరకంటి రవీందర్,డి.గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.